


# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక





గురువారం 16-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 17 రూ॥ 6.00





## తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# ప్రాంతీయ పార్టీల పదును.. జాతీయ పార్టీల వణుకు!

## బీఆర్ఎస్ అడుగులపైనే అందరి దృష్టి.

### తమిళనాడు, బెంగాల్ ఎన్నికలను ఆధారం చేసుకొని రాజకీయాలు మారొచ్చు.

- దక్షిణాన బీజేపీ ప్రభావం ఈ ఎన్నికలతో తేలిపోతుంది.
- ఏ మాత్రం బీజేపీ ప్రభావం కనిపించినా తెలంగాణ లోకి టీడీపీ వస్తుంది.
- ఆ వెనుకే జనసేన దూరుతుంది.
- కూటమి జత కట్టి తెలంగాణ మీద పెత్తనం మొదలుపెడుతుంది.
- ఈ సారి ఒంటరిగా బీజేపీ బరిలోకి దిగే అవకాశం కనిపించడం లేదు.
- బీఆర్ఎస్ తో పొత్తుకు అవకాశం ఉండకపోవచ్చు.
- కాంగ్రెస్ తో ఏ పార్టీ జత కట్టక పోవచ్చు.
- కాంగ్రెస్ పిలిచి కోరినన్ని సీట్లు ఇస్తామన్నా ఏ పార్టీ ముందుకు రాకపోవచ్చు.
- ఆరు గ్యారెంటీలు ఆఖరులో అమలు చేసినా ఫలితం పెద్దగా ఉండక పోవచ్చు.
- ఇప్పటికీ సమయం మించిపోలేదు.-అమలు చేయాలంటే ఖజానా లో సరుకు లేదు.
- తులం బంగారం ఇవ్వడం సాధ్యమయ్యే పని కాదు.
- పింఛన్లు పెంపకానికి ఒక అడుగు పడొచ్చు.
- అది కూడా మొత్తం పెంపు సాధ్యం కాకపోవచ్చు.
- కేసీఆర్ అప్పుల కుప్ప చేశాడన్న మాటలు జనం నమ్మకపోవచ్చు.
- ఐదేళ్ల అధికారమే ప్రజల తీర్పుకు గడువు.
- అది దాటినా ఇయ్యలేకపోతే ప్రజలు కోరుకునేది ఒక్కటే మార్పు.
- ఏ మార్పు కాంగ్రెస్ ను గెలిపించిందో అదే మార్పు దించేయొచ్చు.
- అధికారం కాంగ్రెస్ కోల్పోతే భవిష్యత్తులో తెలంగాణాలో చోటు ఉండకపోవచ్చు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

దేశంలో ప్రాంతీయ పార్టీలు మళ్లీ పుంజుకోనున్నాయా? ఉత్తరాదిలో ఇప్పటికే అంతరించిపోయే దశకు చేరుకున్న కొన్ని పార్టీలు మళ్లీ పవర్‌లోకి వస్తాయా? అనేది కొంత ఆగితే తెలిసిపోయే వాతావరణం కనిపిస్తోంది. ఇప్పటికైతే దేశంలో ప్రాంతీయ పార్టీల మందగనం కనిపిస్తోంది. కొన్ని చోట్ల అంతరించిపోయే దశకు చేరుకునేలా వున్నాయనే మాట వినిపిస్తోంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ దేశమంతా ఏలుతున్న తరుణం నుంచి కొన్ని ప్రాంతీయ పార్టీలు ఏకకాలంలో పురుడుపోసుకున్నాయి. వాటిలో బిజేపి కూడా ఒకటని చెప్పకతప్పదు. బిజేపి పుట్టిన వేళా విశేషమో ఏమో కాని, ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరిగిపెద్దదైంది. కాంగ్రెస్‌ను కనుమరుగు చేసే దశకు చేరుకున్నట్లే కనిపించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 99 సీట్లు రావడంతోమళ్లీ కాంగ్రెస్‌ను పూర్తిగా లేకుండా చేయడం బిజేపి వల్ల కూడా సాధ్యం కాదని తేలిపోయింది. గతంలో ఎప్పుడూ బిజేపి ఇంత బలంగా లేదు. వాజ్‌పాయ్ ప్రధాని కావడానికి అవసరమైన సీట్లు ఆనాడు సాదించినా, ఎన్డీయే కూటమి ద్వారానే సాధ్యమైంది. తర్వాత కాలంలో పూర్తిగా అడుగంటిపోయే పరిస్దితి ఏనాడు బిజేపికి రాలేదు. నరేంద్ర మోడీ ప్రధాని అనే పదం వినగానే దేశంలో బిజేపికి పూనకం వచ్చినట్లే పుంజుకున్నది. ఇది ఎవరూ కాదనలేని సత్యం. కాకపోతే ఎలా పెరిగిందో అలా తగ్గుతుదా? అనుకుంటే కూడా అలాంటి పరిస్దితులు కనిపించడం లేదు. దానికి బిజేపి చెప్పే బాష్యం ఒక రకంగా వుంటుంది. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు మరో రకంగా వుంటాయి. ఏది ఏమైనా ఇప్పటికిప్పుడు బిజేపి పునాదులు పెకిలించే శక్తి కాంగ్రెస్‌కు లేదు. ఎందుకుంటే చెప్పుకునేందుకు పట్టుమని పదిరాష్ట్రాలు కూడా కాంగ్రెస్ చేతిలోలేవు. వున్న మూడింటిలో రెండు దక్షిణాదిన వున్నాయి. ఒక్కటి ఉత్తరాధిన వుంది. చేతిలో వున్న పంజాబ్‌ను కూడా చేజేతులా పోగొట్టుకున్నది. చీపురు చేతిలో పడి ఊడ్చుకుపోయింది. అక్కడ మళ్లీ అవకాశం వస్తే బిజేపికి ఆ రాష్ట్రం దక్కుతుందా? అనే సందేహాలు కూడా వ్యక్తమౌతున్నాయి. పక్కనే వున్న హర్యానాలో కాంగ్రెస్ అదికారంలోకి వచ్చినంత హడావుడి కనిపించింది. ఆఖరుకు ఏమైంది? కాంగ్రెస్ బొక్కా బోర్లాపడింది. గత ఎన్నికల్లో బిజేపి పూర్తి మెజార్టీ సాధించకోవడంతో మళ్లీ ఎన్డీయే కూటమి వల్లనే నేడు బిజేపి కేంద్రంలో అధికారం నిలుపుకోగలింది. ఎలా చూసినా బిజేపికి కాలం మరోసారి కలిసివచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్ వంద స్ధానాలు గెల్చుకోగలిగింది. 400 సీట్లు సాదిస్తామనుకున్న బిజేపి, 240కి పరిమితమైంది. అక్కడితో డౌన్ ఫాల్ స్టార్టు అవుతుందని అందరూ అనుకున్నారు. కాంగ్రెస్ ఎన్నో కలలు కన్నది. కాని ఆ కలలు కాంగ్రెస్‌కు పగటి కలలనే మిగిల్చాయి. వరస ఎన్నికల్లో బిజేపి జయకేతనం ఎగురవేస్తూ వస్తోంది. హర్యానా, డిల్లీ, బిహార్ ఇలా రాష్ట్రంలో చూసినా బిజేపి తిరుగులేని మెజార్టీ సాధిస్తూవస్తోంది. కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తూ వస్తోంది. ఇక ఇప్పుడు ఐదు రాష్ట్రాలఎన్నికలు జరుగుతున్నాయి. పుదుచ్చేరిని పెద్దగా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. కాని అక్కడ కూడా బిజేపి వస్తుందా? లేదా? అనేది ఫలితాలు వస్తే గాని తెలియదు. అస్సాంలో ఒక వేళ ఫలితాలు తిరగబడితే బిజేపికి ఇబ్బందికరమే. కాని పిరస్ధితులు అలా కనిపించడం లేదన్న మాటలే వినిపిస్తున్నాయి. కేళరంలో ఒక వేళ బిజేపి అధికారంలోకి రాకపోయినా, సీట్లపరంగా క్రియాశీలక శక్తిగా మారే అవకాశం వుంటే మాత్రం ఇక బిజేపిని ఆపడం కష్టం. కాంగ్రెస్ జాతీయ హెూదాకు చరమగీతం పాడుకోవాల్సిన పరిస్దితి రావడం ఖాయం. ఎందుకంటే తమిళనాడులో కాంగ్రెస్ ఆది నుంచి పేరు మాత్రమే వుంటోంది. డిఎంకే దయాదాక్షిణ్యాల మీద బతుకుతోంది. అక్కడ కాంగ్రెస్‌కు చాన్సులేదు. డిఎంకేను కాదని ఒంటరిపోరు జరిపే పరిస్ధితి కనిపించడం లేదు. డిఎంకే కాకుండా ఏఐడిఎంకే కాంగ్రెస్‌తో పొత్తు సాగదు. కొత్తగా వచ్చిను టివికే విజయ్ ఎవరితో వెళ్తారనేది ఇప్పటికిప్పుడు చెప్పే పరిస్దితి లేదు. బెంగాల్‌లో మమత మళ్లీ అధికారంలోకి వస్తుందా? రాదా? అనే చర్చ ఎలా వున్నా, ఇప్పటికే మూడు సార్లు మమతకు ప్రజలు అవకాశమిచ్చారు. బెంగాల్ ప్రజలు గతం నుంచి అదే ఆనవాయితీని కొనసాగిస్తున్నారు. గతంలో ఏకచ్ఛత్రాదిపత్యంగా కమ్యూనిస్టులు పాలిస్తూ వచ్చారు. దాని ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాలను కమ్యూనిస్టులు ఏలారు. లేకుంటే కీలక భూమిక పోషించారు. కమ్యూనిస్టుల కంచుకోటలు ఎప్పుడో కూలిపోయాయి. బెంగాల్‌లో గత పదిహేనేళ్లుగా ఉనికి కోసం పాకులాడుతున్నాయి. ఈసారి బిజేపి జయకేతనం ఎగురవేస్తే మాత్రం దేశంలో, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలకు ప్రాపకం చెల్లదు. ఆ పార్టీల ఉనికి కష్టంగా మారొచ్చు. ఎందుకంటే మహారాష్ట్ర ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట. తర్వాత శివసేన కీలకపాత్ర పోషించాయి. కాని ఆప్పుడెప్పుడూ శివసేన అదికారంలోకి వచ్చింది లేదు. ఎన్సీపీకి కూడా అంత సీన్ లేదు. బిజేపిని కాదని గెలిచే పరిస్దితి ఏ పార్టీకి లేదు. కాంగ్రెస్‌కే దిక్కులేని పరిస్ధితులు, ఇతర ప్రాంతీయ పార్టీలకు చోటే లేకుండాపోతోంది. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన ఎస్పీ, బిఎస్పీలు కూడా ఉనికి కోసం ఆరాపడుతున్నాయి. అందులో బిఎస్పీ అట్టడుగు స్ధానానికి చేరుకున్నది. ఇక ఎస్పీ మాత్రమే పోరాటంలో వుంది. అక్కడ కాంగ్రెస్‌కు కూడా చోటు లేకుండాపోయింది. ఎస్పీ ఇచ్చే సీట్ల మీద ఆదారపడి రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇన్ని పరిస్దితుల మధ్య ఒక వేళ బెంగాల్‌లో మళ్లీ తృణమూల్ అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో జాతీయ పార్టీలకు కౌండ్ డౌన్ స్టార్ట్ అయినట్లే అని చెప్పుకోవచ్చు అని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అప్పుడు దేశంలో ప్రాంతీయ పార్టీలకు మళ్లీ ఆదరణ మొదలయ్యే అవకాశాలు లేకపోలేదు. ఉత్తరాదిన ఒక్కసారి ఆ ఊపు మొదలైందంటే దక్షిణాదిన ఇప్పటికే అంతంత మాత్రంగా వున్న జాతీయ పార్టీలు బిజేపి, కాంగ్రెస్‌కు కూడా తట్టాబుట్టా సర్ధుకునే పరిస్దితులు రావొచ్చు. బెంగాల్‌లో బిజేపి గెలిస్తే రేపటి రోజు తెలంగాణలో కూడా బిజేపి బలం పెంచుకోవచ్చు. కాంగ్రెస్ డౌన్ ఫాల్ మళ్లీ మొదటికి రావొచ్చు. అదే సమయంలో ఎంత ప్రయత్నం చేసినా కాంగ్రెస్‌కు గడ్డుకాలం మొదలు కావొచ్చు. అయితే అప్పుడు బిఆర్ఎస్ పరిస్తితి ఏమిటి? అనేది కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. బెంగాల్‌లో బిజేపి గెలవకపోతే, తమిళనాడులో బిజేపి ప్రభావం కనిపించపోతే మాత్రం ప్రాంతీయపార్టీలకు ఇక కాలం కలిసివచ్చినట్లే. ఉత్తరాదిన ఆఫ్ లాంటి పార్టీలు శరవేంగంగా విస్తరించొచ్చు. ఆఖరుకు బిఎస్పీ కూడా ఉత్తర ప్రదేశ్‌లో కోలుకొవచ్చు. ఎస్పీ, బిఎస్పీలు రాజ్యమెలొచ్చు. తెలంగాణలో బిఆర్ఎస్ బలం మరింత పెరగొచ్చు. తెలంగాణలో బిఆర్ఎస్ ఎదరులేని శక్తిగా మారొచ్చు. తిరుగులేని విజయం సొంతం చేసుకోవచ్చు. కాని కాంగ్రెస్‌కు మాత్రం అంతంత మాత్రానికి మళ్లీపడిపోవచ్చు. ఇప్పటికిప్పుడు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నా జనం నమ్మకపోవచ్చు. కాకపోతే ఆరు గ్యారెంటీలను అమలు చేసే ధైర్యం చేసినా, ఏక కాలంలో అవి సాద్యం కాకపోవచ్చు. పింఛన్లు ఏకబిగిన రూ. 4వేలు చేయుకపోవచ్చు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం అనేది ఇచ్చేందుకు అవకాశం లేదు. ప్రతిమహిళలకు రూ. 2500 అనేవి సాధ్యమయ్యేలా లేవు. విద్యార్ధినులకు స్కూటీలు అందజేయడం జరిగే పని కాకపోవచ్చు. ఇలా ఆరు గ్యారెంటీల మీద జనం కూడా ఆశ వదులుకున్నారనే సంకేతాలు వినిపిస్తున్నాయి. రేవంత్ సర్కారు ఇచ్చే పరిస్ధితి లేదని ప్రజలు కూడా అడిగేందుకు సిద్దంగా లేదు. ఖజానా ఖాళీ అని సిఎం. రేవంత్ పదే పదే చెప్పి ఒక మంచి పని చేశారు. అంత్య నిష్టూరం కంటే ఆది నిష్టూరం మేలనుకున్నట్లున్నారు. మొత్తం ఖుల్లం ఖుల్లం చెప్పేశారు. కాకపోతే మళ్లీ గెలిపిస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పడానికి కూడా కాంగ్రెస్ సాహసం చేయకపోవచ్చు. అందుకే తెలంగాణ రాజకీయాలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నాయని చెప్పడానికి సందేహం కూడ అవసరంలేని వాతావరణం కనిపిస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముందుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 16-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 17 రూ॥ 6.00


22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





గురువారం 16-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 17 రూ॥ 6.00


## మహిళాబిల్లు, పునర్విభజన చట్టం



- రెండిటికీ లింకుపై విపక్షాల ఆందోళన
- పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం

12లో

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడిగా సాగనున్న సమావేశాలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం

12లో

## దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ సెగలు

- నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం
- తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు



చెన్నై, నేటిధాత్రి:
దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం

12లో

## పునర్విభజన జనాభా ప్రకారమే

- రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే
- సీఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



వరంగల్, నేటిధాత్రి:
నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి

12లో

## జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

- అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి



హైదరాబాద్, నేటిధాత్రి:
జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు

12లో










# ప్రైవేటు కాలేజీలు.. కోట్ల సంపాదనలు!



### చదివేది వేలు.. వచ్చేది పదులు?

- ర్యాంకుల పంటలంటూ చెప్పక పోయినా మార్కులు ప్రచారం చేసుకుంటున్నారు.
- కాలేజీల అసత్య ప్రచారాలు సాగిస్తున్నారు.
- అందరూ లక్షలు చెల్లించి చదువుతున్నారు.
- మార్కులు మాత్రం కొందరికే వస్తుంటాయి.
- పది మంది మార్కులు ప్రచారం చేసుకొని వందల మందిని చేర్చుకుంటారు.
- కొన్ని కార్పొరేట్ కాలేజీ లలో వేల మంది విద్యార్థులు చేరుతుంటారు.
- అత్యుత్తమ మార్కులు సాధించే వారు పదుల్లోనే వుంటారు.
- ఈ విషయం తెలిసినా తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల వైపే చూస్తున్నారు.

### ర్యాంకుల గోల ఆగడం లేదు.

- ప్రభుత్వ కాలేజిలలో ఇటీవల మెరుగైన ఫలితాలు వస్తున్నాయి.
- గురుకుల కళాశాలలో కార్పొరేట్ కాలేజీలకు మించి ఫలితలొస్తున్నాయి.
- కార్పొరేట్ వ్యక్తులు విచ్చలవిడిగా బ్రాంచ్ లు ఏర్పాటు చేస్తున్నారు.
- అనుమతులు లేకున్నా బ్రాంచులు నడుపుతున్నారు.
- రుద్ది రుద్ది చదివే చదువుకు మార్కులు వస్తే లాభం లేదు.
- సామాన్యుల సొమ్ము మింగుతున్నారు. తప్పుడు ఫలితాలు ప్రచారం చేసుకుంటున్నారు.
- చదువు ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నారు.
- తల్లిదండ్రులు ర్యాంకుల వివరాలపై మోస పోతున్నారు.
- కార్పొరేట్ కాలేజిల ప్రకటనలు చూసి మోసపోకండి

**రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు కళాశాలలో చదివిన విద్యార్థుల వివరాలు ఆయా కళాశాలకు వచ్చిన ర్యాంకులు ఆర్టిఐ ఆధారంగా త్వరలో మీ నేటిధాత్రిలో కళాశాలల వారీగా.**

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు



- యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే
- డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం
- మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు
- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఏంపీ లక్ష్మణ్ ఆగ్రహం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో

12లో

## మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి



12లో

- ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకోం
- రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం
- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి మండిపాటు

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

- దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, నేటిధాత్రి:
నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియ గానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని,



దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.



## సీఎం రేవంత్ తీరుపై బీజేపీ మండిపాటు

- అనుమానాలతో గందరగోళం సృషించవద్దు
- రేవంత్ ప్రధానికి లేఖ రాయడంపై పార్టీ నేతల విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్

12లో

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 16-04-2026 నేటిధాత్రి

# అటు ఎండలో ఇటు ఆటోలో ఇబ్బందులు

అధిక లోడుతో కూలీల రవాణాపై చర్యల డిమాండ్





**పరకాల, నేటిధాత్రి:** ప్రాంతంలో వ్యవసాయ పనుల కోసం కూలీలను ఆటోలలో పరిమితికి మించి ఎక్కించుకొని తరలిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఒకవైపు మండుతున్న ఎండలో కూలీలు అలమటిస్తుంటే,కూలీలు మరోవైపు ఆటోలలో ఇరుకుగా ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వ్యవసాయ క్షేత్రాలకు నమయానికి చేరుకోవాల్సిన అవసరంతో డ్రైవర్లు ఒకేసారి అధిక సంఖ్యలో కూలీలను ఎక్కించుకొని ప్రయాణాలు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయి.ఇప్పటికే ఇలాంటి అధిక లోడుతో ప్రయాణాల కారణంగా పలుచోట్ల కూలీలకు సంబంధించిన ప్రమాద ఘటనలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించకపోవడం ఆందోళనకు దారితీస్తోంది.కూలీల ప్రమేయం లేకుండానే వారిని అధిక సంఖ్యలో ఎక్కించుకోవడం వారి భద్రతను ప్రమాదంలో పడేస్తోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రత కారణంగా శారీరకంగా అలసిపోయే పరిస్థితుల్లో ఈ రవాణా విధానం మరింత ఇబ్బందులను కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో సంబంధిత ఆర్టీఏ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు,ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.అదేవిధంగా,స్థానిక పోలీసులు కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అధిక లోడుతో నడుస్తున్న ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.కూలీల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు మరియు పోలీసులు సమన్వయంతో చర్యలు చేపడితే,ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మోడల్ స్కూల్‌లో'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం.



**చిట్యాల, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఅరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా,బుధవారం రోజున చిట్యాల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.చిట్యాల ఎస్.ఐ పోచంపల్లి సతీష్ ఆదేశానుసారం, ఎస్.ఐ-3 ఈశ్వరయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:వ్యాసరచన పోటీలు:లి 'హెల్మెట్ ధరించడం – ప్రాణ రక్షణ'లి అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతా నియమాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.మానవహారం:లి పాఠశాల ఆవరణలో విద్యార్థులు, పోలీసులు కలిసి భారీ మానవహారంగా ఏర్పడి, రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఎస్.ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా రోడ్డు నియమాలను పాటించేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఏ ఎస్సై మధుసూదన్ హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, కానిస్టేబుల్స్ ఏ సందీప్, పి సందీప్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాగృతి రాష్ట్ర ఈసీ సమావేశానికి హాజరైన మల్లేష్



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ జాగృతి బి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ఈసీ సమావేశానికి తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి తడిగొప్పుల మల్లేష్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఈనెల 25వ తేదీన ఆవిర్భవించబోయే రాజకీయ పార్టీకి సంబంధించిన ప్రణాళికలు, కార్యక్రమాలు మరియు పలు ముఖ్య అంశాలపై రాష్ట్ర కార్యవర్గంతో కవిత చర్చలు జరిపారు. పార్టీ సన్నాహక సమావేశాలు, జన సమీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను ప్రకటించారు.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తడిగొప్పుల మల్లేష్‌ను నియమించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాల దాడువాయ్ యూనియన్ ఎన్నిక

అధ్యక్షులుగా పసుల సదయ్య



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో వ్యవసాయమార్కెట్ దాడువాయ్ ఎన్నిక బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా పసుల సదయ్య,ఉపాధ్యక్షులుగా జిల్లెల్ల రవీందర్,ప్రధాన కార్యదర్శిగా మంద రాజయ్య,సంయుక్త కార్యదర్శిగా కోయిల స్వామి,ఆర్గనైజర్ గా కొమ్ముల సదానందం,కోశాధికారిగా మధురకవి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు మహేందర్,గౌరవ సభ్యులుగా పసుల కమలాకర్,బోట్ల భద్రయ్య,సలహాదారులుగా కన్నూరి ప్రభాకర్,కొమ్ముల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఖుతుబోద్దీన్ పాషా,అజీమ్ కుటుంబాలకు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శ



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సంతాపం వ్యక్తం చేశారు.గత ఐదు రోజులు క్రితం వారి తల్లి మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని సుజిత్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,సావుడాల సంజీవ్,బైండ్ల శ్రీకాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఐదు మండలాలకు సంబంధించిన cmrf చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు



**నాగర్ కర్నూల్, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ పట్టణ ,మరియు బిజినపల్లి ,తాడూరు, తిమ్మాజీపేట తెలకపల్లి, మండలాలకు సంబంధించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 2 29 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ మా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదే ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చినా మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని పేర్కొన్నారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కరాజు మున్సిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు

# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



ప్రజల్లో అవగాహన పెంపుపై దృష్టి

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో అగ్నిప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం అగ్నిమాపక అధికారి భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక విభాగం అధికారులు ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న ప్రారంభమయ్యే అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఈ ఏడాది కూడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.1944 ఏప్రిల్ 14న ముంబై నౌకాశ్రయంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.గృహాలు,కార్యాలయాలు,వ్యాపార స్థలాల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు,గ్యాస్ సిలిండర్ల వినియోగంలో భద్రతా ప్రమాణాలపై సూచనలు అందిస్తున్నారు.ఏప్రిల్ 14 నుండి 20 వరకు కొనసాగనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు,ప్రదర్శనలు,శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు.విద్యార్థులు,యువత,వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక శాఖను సంప్రదించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి భద్రతా నియమాలను పాటించాలని ఏమైనా ప్రమాదాలు 8712699306 గల నెంబర్ కి సంప్రదించాలని అధికారులు కోరారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన భాజపా పంజాల శ్రీరామ్

కల్వకుంట్ల కవిత సమక్షంలో చేరిక



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేటకు చెందిన బీజేపీ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు,సీనియర్ నాయకుడు పంజాల శ్రీరామ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతి పార్టీలు చేరారు. ఈ చేరిక ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో జరిగింది.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన పంజాల శ్రీరామ్ భారతీయ జనతా పార్టీలో గత కొన్ని ఏళ్లుగా వివిధ హోదాల్లో పని చేశారు. అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసి, నర్సంపేట మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ అంతర్గత లోపాల వల్ల బీజేపీకి రాజీనామా చేసి తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో రాజకీయ పార్టీగా అవతరించబోయే తెలంగాణ జాగృతిలో నిబద్ధతతో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ చేరికకు సహకరించిన నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తడిగొప్పుల మల్లేష్, జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన్ చారి, రాష్ట్ర, జిల్లా నాయకులకు పంజాల శ్రీరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మా అనుమతి లేకుండ భూమి ఆక్రమిస్తున్నారు

మేము అమృత్ పథకం కు భూమి ఇవ్వం... అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసిన.... స్పందన కరువు .... పంట ధ్వసం చేస్తే ఉరుకొం... మేము పేద రైతులం మాకు ఉంది ఇదే కొద్దీ భూమి.... అధికారులను మమ్మల్ని బెదిరిస్తున్నారు... ప్రభుత్వం మాకు న్యాయం చెయ్యాలి...



**రాయికల్, నేటి ధాత్రి:** రాయికల్.పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అమృత్ పథకం భూ భాదితులు కుర్మా మల్లారెడ్డి ,కుర్మ నారాయణ రెడ్డి ,కుర్మా ప్రేమ్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతు ఐకెపి భవనం దగ్గర ఇరువై గుంటల ప్రభుత్వ భూమిని అమృత్ పథకం కు ట్యాంక్ నిర్మాణం కోసం మా అనుమతి లేకుండ నియంతృత్వంతో అధికారులు మా పంట భూమిని లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారు, మేము పూర్తీ ఇట్టి భూమిని ఆమోదించాము ఇచ్చే నష్టపరిహారం తీసుకుని రైతులు భూమిని మాకు అప్పజెప్పాలని రైతులం అయినా మాకె అల్టిమేటం ఇచ్చారని మాకు ఉన్నదే ఈ కొద్దీ భూమి ఇది ఆక్రమించుకుంటే మాత్రతుకులు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేసారు,మాకు న్యాయం చెయ్యాలంటూ జిల్లా కలెక్టర్ ,జెసి కి ,ఎమ్మెల్యే ఎంపీ విజ్ఞప్తి చేసినప్పటికిని వారు చెప్పున్నా స్పందన లేదని పట్టణంలోని రెవెన్యూ సర్వే నెంబర్ లు ళి 988/2/1/1/,ళి988/2/1/2/1ళి ళి988/2/1/3/1ళి భూమిలో ఇప్పటి వరకే మేము గ్రామ అభివృద్ధి కోసం ఐకెపి భవనం కు ఇచ్చామని మా ద్రాతృత్వాన్ని గుర్తించి ప్రభుత్వ అధికారులు మాకు న్యాయం చేయవలసిందిగా పోయి అన్యాయంగా ఉన్న పంట భూమిని లాక్కువాలనుకోవడం సమంజసం కాదని తెలిపారు ఇకనైనా మా భూమిలో పెట్టిన ప్రతిపాదనను అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేసారు మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి మాట్లాడుతు బలవంతంగా నిరుపేద రైతులు భూమిని లాక్కోవాలని చూడడం సరికాదని అన్నారు గతంలో ప్రభుత్వ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు సహకారంతో రైతులమే భూములు దానమిచ్చి గ్రామ అభివృద్ధికి దోహద పడ్డామని,ఇలా బలవంతంగా భూమిని లాక్కోవడం ఎక్కడ చూడలేదని రైతుల సంబంధం లేని భూమిని సర్వే చేయడం గ్రామ సభ పెట్టి ఆమోదించడం నష్టపరిహారం తక్షణమే ఇస్తామనడం కుట్ర పూరితంగా అధికారులు వ్యవహరిస్తున్నారు,అని వేరే చోట దాత భూమిని ఇచ్చేట సిద్ధంగా ఉన్నప్పటికిని ఇదే భూమి కావాలని అధికారులు పట్టు పట్టడం సరికాదని తక్షణమే ఈ పేద రైతుల భూమిలో పెట్టిన అమృత్ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రాము లింగ రెడ్డి ,జలపతి లక్ష్మారెడ్డి ,లింగా రెడ్డి ,వేణు ,గంగాధర్ ,సురేందర్ పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలి

# జగిత్యాల రూరల్ సిఐ సాధాకర్




**రాయికల్, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్–అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిజగిత్యాల రూరల్ సీఐ సదాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. 'అతి వేగం ప్రమాదకరం' అని గుర్తిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు.మండల విద్యాధికారి ఎం ఈ ఓ. రాఘవులు మాట్లాడుతూ.. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ లి మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు సామాజిక స్పృహ కల్పించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

కార్యక్రమం విజయవంతం చేసినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు, గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి –వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, గ్రామ వార్డు మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# చెర్రీ డాన్స్ స్టూడియో ప్రారంభం



**పరకాల,నేటిధాత్రి:** పట్టణంలో బొజ్జ హేమంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెర్రీ డాన్స్ స్టూడియోను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేసవికాలంలో పిల్లలకు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడంలో డాన్స్ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.పిల్లలు విద్యతో పాటు సాంస్కృతిక,క్రీడా రంగాల్లో కూడా ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు.డాన్స్ ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్,మండల కార్యదర్శి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు ప్రధానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన డా".బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా

రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి



**రాయికల్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది డా "బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57 ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ . రాష్ట్రఉపాధ్యక్షులు ఔషధం రవీందర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషం గా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవకార్యక్రమాలు చేసి మరిన్ని మన్ననలను పొందుతానాని తెలియజేశారు.అలాగే అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.జై భీమ్

# N5TG సాహిత్య సృజన పిల్లల సమ్మర్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరణ



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయంలో N5TG సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "సాహిత్య సృజన పిల్లల సమ్మర్ క్యాంప్" పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) బి. జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... రాబోయే వేసవి సెలవులను విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం రూ. 10/-తో సాహిత్య రంగంలో కవిత, కథ రచనలపై ప్రాథమిక అవగాహన ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్లో కల్పించడం అభినందనీయమైన చర్య అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇదొక ప్రత్యేకమైన, సృజనాత్మక కార్యక్రమమని, ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇలాంటి ఆలోచనతో ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో N5TG సంస్థ చైర్మన్ అంకారపు రవి, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలను నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల, నేటిధాత్రి:** ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన గూడెం చంద్రకళ, ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాకుండా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే సొంత ఇల్లు అవసరమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెంటయ్య గౌడ్,చేవెళ్ల మండల నాయకులు, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పడాల ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ న్యాలట బుచ్చయ్య,సింగప్పగూడెం,సర్పంచ్ రవి,తల్లారం దుద్దాగు ఉప సర్పంచ్ మొహమ్మద్ నవాజ్ వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



## చికిత్స కోసం లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** తనను నమ్ముకున్న కార్యకర్తలకు, మద్దతుదారుల కష్టనష్టాల్లో వెన్నంటి నిలుస్తూ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ దశాబ్దాలుగా ఎమ్మెల్యే జిఎంఆర్ అనుచరుడుగా కొనసాగుతున్నారు. నికార్సైన కార్యకర్తగా అనునిత్యం ఎమ్మెల్యే జిఎంఆర్ కోసం పనిచేసేవారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం ఉదయం యూసుబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి..ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. అండగా ఉంటానని భరోసా అందించారు. తక్షణ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిపుణులైన వైద్యులచే చర్చించి మెరుగైన వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తన కష్ట నష్టాల్లో.. గెలుపు ఓటముల్లో.. తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు వెన్నంటి నిలుస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న నాయకుడు తన కష్టాల్లో అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని యూసుబ్ తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



## మున్సిపల్ 6వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన నారీ శక్తి కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలతో నారీ శక్తి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మున్సిపల్ 6 వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి హాజరు కావడం జరిగింది.వారు విద్యార్థులకు మహిళా బిల్లు 33./. శాతం రిజర్వేషన్ గురించి వివరించి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించడం ద్వారా నిర్ణయాధికారంలో మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని అదేవిధంగా స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలు రాణిస్తున్నారని, ఇప్పుడు చట్టసభల్లో కూడా అడుగుపెట్టడం ద్వారా మహిళల సమస్యలు, విద్య, ఉపాధి వంటి అంశాలపై మరింత సమర్థవంతంగా పోరాడవచ్చని తెలిపారు. అంతేకాకుండా దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లు చట్టంగా మారడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక మైలురాయి అని కొనియాడారు.ఈ సందర్భంగా, ప్రతి మహిళా మేధావి, చదువుకున్న యువతులు రాజకీయాల్లోకి రావాలని, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలకు కల్పించిన ఈ రిజర్వేషన్లు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజికంగా ఆర్థికంగా కూడా వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు భుక్య భాగ్య,బూర పద్మ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ సరూప, వేషాల సత్యవతి, కవిత, సునీత లతోపాటు పార్టీ జనరల్ సెక్రటరీ దొంగల రాజేందర్, మనోహర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,పొన్నాల కొమరన్న తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు మన భద్రత మన బాధ్యత



## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులకు, కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నియంత్రణ సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాష్ట్రంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత, నేరాల నివారణపై సర్పంచులు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.యువతలో సానుకూల మార్పు తీసుకురావడంలో గ్రామ స్థాయి నాయకత్వం కీలకమని పేర్కొంటూ, సర్పంచులు ముందుండి యువతను సరైన దిశలో నడిపించాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న వారి వివరాలను పోలీసులకు తెలియజేసి సమాజాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని కోరారు.అదేవిధంగా, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో వాటి ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఆర్ టి ఓ కార్యాలయంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



**వనపర్తి, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నిర్వహిస్తున్న సందర్భంగా వనపర్తి జిల్లా ఆర్ టి ఓ కార్యాలయంలో ఆటో డ్రైవర్ల కు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని ఆర్ టి ఓ అధికారులకు సూచించారు రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని డి టి ఓ ను ఆదేశించారు వనపర్తి జిల్లాలోని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు రోడ్డు నియమాల అమలు అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డి టీ ఓ మానస సంబంధిత అధికారులు, రవాణా శాఖ సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వనపర్తి లో విద్యార్థులతో భద్రత గురించి ప్రతిజ్ఞ డి ఎస్పీ



**వనపర్తి, నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలలో సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌక్ లోప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వనపర్తి పోలీస్ డిఎస్పీ వెంకటేశ్వరరావు సీఐ, రత్నం విద్యార్థులతో కలిసి మానవహారం పోలీసులు, వాలంటీర్లు కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు ట్రాఫిక్ నియమాలపై చర్చించి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ఒక చట్టం మాత్రమే కాదుఅది మన జీవితానికి రక్షణ కవచం అని అన్నారు.సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సురక్షితంగా రోడ్డు దాటే విధానం హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై బస్సుల్లో జాగ్రత్తలు పాఠశాలల వద్ద వేగ నియంత్రణ గురించి, మైనర్ల వాహనాలు నడపటం డ్రైవింగ్‌పై నిషేధంట్రిపుల్ రైడింగ్‌పై చర్యలు ఉంటాయని డి ఎస్పీ అన్నారుఈ కార్యక్రమంలో సీఐ, సుగంధ రత్నం, వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, చిన్నమ్మ తామస్, వనపర్తి టౌన్ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులిగోరు ఆధ్వర్యంలో నారా లోకేష్ కు ఘన స్వాగతం..



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతిలో క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. బుధవారం గొల్లవాని గుంట క్రికెట్ స్టేడియం వద్దకు విచ్చేస్తున్న నారా లోకేష్ కు పులిగోరు మురళీకృష్ణారెడ్డి నేతృత్వంలో మహిళలు మంగళహారతులు ఇచ్చి గుమ్మడికాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు.టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డిని నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న నాయకులను పార్టీ కార్యకర్తలను పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ చల్లా శంకర్ రెడ్డి,టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ రామదాసు ముని రామయ్య, గంగమ్మ గుడి మాజీ పాలకమండలి సభ్యులు గెంజి సుధాకర్ రెడ్డి,శరత్ చౌదరి దుశ్యంతు, శంకర్ రెడ్డి, నారాయణ దేవరాజులు, విజయశంకర్, భారతి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.పులిగోరు ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ.నారా లోకేష్ తిరుపతి పర్యటన నేపథ్యంలో సభకు హాజరయ్యేందుకు తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు..

# షైన్ హై స్కూల్ లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

## ఎస్ఐ రవళి రెడ్డి




**భూపాలపల్లి, నేటిధాత్రి:** షైన్ హైస్కూల్లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని షైన్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ భానుచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రవళి రెడ్డి హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ మన జీవితంలో రోడ్డు భద్రత చాలా ముఖ్యమైనది. ప్రతిరోజూ మనం స్కూల్, బయటికి వెళ్లడానికి తిరిగి ఇంటికి రావడానికి రోడ్లను ఉపయోగిస్తాం. అందుకే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. అన్నారు డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎప్పుడూ పాటించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, అలాగే సీట్ బెల్ట్ లేదా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం తాగి వాహనం నడపరాదు అని తెలిపారు. అనంతరంపాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ విద్యార్థులకి డ్రైవర్లకు రోడ్డు భద్రత గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. స్రవంతి. అకడమిక్ ఇన్చార్జ్ ఎమ్. రాజేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యార్థుల క్రమశిక్షణ పై సీపీ ప్రశంసలు



## రోడ్డు భద్రతపై అవగాహనతో భవిష్యత్‌కు బాటలు
## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**జైపూర్, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో "అరైవ్ & అలైవ్" పేరుతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని జైపూర్ సీఐ నవీన్, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల జోన్ డీసీపీ ఏ.భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు చూపుతున్న క్రమశిక్షణను అభినందించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలను నేర్చుకుని పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం అత్యవసరమని సూచించారు.ఈ నియమాలను మనమే కాకుండా కుటుంబ సభ్యులు,స్నేహితులకు కూడా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను వివరించి, నియమాలను గౌరవిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలపై చిత్రలేఖనం చేశారు.సీపీ,డీసీపీలు వాటిని పరిశీలించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అదేవిధంగా ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు పోస్ట్ కార్డు ద్వారా హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు.చివరగా విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ,తమ కుటుంబ సభ్యులతో కూడా పాటింపజేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# తిరుపతి, చంద్రగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్..

## ▶▶తిరుపతిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్...





**తిరుపతి, నేటిధాత్రి:**తిరుపతిని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామనే యువగళం హామీ కార్యరూపం దాలుస్తోంది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏడాదిలో రూ.35 కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం తిరుపతి పట్టణం గొల్లవానిగుంటలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అకాడమీలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శాప్, తుడా సహకారంతో రూ.10.10 కోట్ల నిధులు వెచ్చించి ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను నిర్మించారు. ముందుగా క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో పాటు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ అకాడమీలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. క్రీడా ప్రాంగణం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ క్రీడాకారులతో గ్రూప్ ఫోటో దిగారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియంతో పాటు ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ ను ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాల్ రాజ్, ఇతర క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెడ్ ఆడారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో సంభాషించి వారిని ఉత్సాహపరిచారు. క్రీడా ప్రాంగణంలో ప్రణీత్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్రికెట్ మైదానం, ఖోఖో, కబడ్డీ, ఖఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ కోర్టులతో పాటు పలు క్రీడా సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. ఈ సముదాయం క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు ఈ ప్రాంత భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించనుంది.అంతకుముందు తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రూ.5.35 కోట్ల వ్యయంతో కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ, 200 మంది క్రీడాకారులకు వసతి సదుపాయం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన జూనియర్ బాక్సింగ్ రింక్ ను ప్రారంభించారు. గూడూరు నియోజకవర్గం కోటలో రూ.2.31 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం, సూళ్లూరుపేటలో రూ.2.70 కోట్ల వ్యయంతో క్రీడా వికాస కేంద్రం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రేణిగుంట ఏపీఎస్టీఆర్ఈఐఎస్ స్కూల్ లో రూ.80 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణ, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శ్రీపతి బాబు, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, సూర్య చరిష్మ తమిరి, దండు పూజ, నవ్య కందేరి, భారత అంధ క్రికెటర్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, అంధ మహిళా క్రికెటర్ పంగి కరుణ కుమారి, పారా అథ్లెట్ రవి రంగలి, పారా సైక్లిస్ట్ షేక్ అర్షద్, పారా అథ్లెట్ కె.లలిత, ఆర్చరీ ప్లేయర్ టి.గణేష్ మణిరత్నం, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు..





# అన్ని దానాల కంటే రక్త దానం మిన్న- కె. యూ వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్ రెడ్డి



**హన్మకొండ, నేటిధాత్రి:** మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే-డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీలో బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్) హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో ఫార్మసీ విభాగం లో మహా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్ రెడ్డి హాజరై ముందుగా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల ఏప్రిల్ ఫూల్ మాసం కాదని ఇది మహనీయుల మాసం అని ఎన్నో కష్టాలు అవమానాలు ఎదుర్కొని తమ జీవితాలను త్యాగం చేసి సమసమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిబా పూలే డా.బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కొందరు వాడు కాదని అందరివాడని మహిళా మరియు కార్మిక సమస్యలపై కొట్లాడి సమాన పనికి సమాన వేతనం అదేవిధంగా రోజుకు ఎనిమిది గంటల పని విధానం తీసుకురావడంలో అంబేద్కర్ పోరాటం ఎంతో ఉన్నదని అంబేద్కర్ కొన్ని వర్గాల కోసమే పోరాటం చేయలేదని దేశంలో ఉన్న అన్ని వర్గాల కోసం పోరాటం చేశాడని మహిళల కోసం కార్మికుల కోసం దళిత గిరిజన బహుజనులకోసం వారి సంక్షేమం కోసం పోరాడిన గొప్ప మహనీయులు డా. బి.ఆర్ అంబేద్కర్ అని ఈ సమాజ అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే మార్గమని నమ్మి తన భార్యతో పాఠశాలలు పెట్టి మహిళలకు విద్యాను అందించిన గొప్ప విద్యాదాత మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు.ఆత్మీయ అతిథులుగా హాజరైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రం మరియు ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కృష్ణవేణి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ఎన్నో అవమానాలు అడ్డంకులు ఎదుర్కొని ఈ దేశానికి చదువు నేర్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు ఈ మహనీయుల ఆలోచన విధానం తీసుకపోవడంలో విద్యార్థులు అందరూ ముందుకు సాగాలని వారి ఆశయా సాధన కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు.విశిష్ట అతిథి గా హాజరైన యూనివర్సిటీ ఈ.సీ మెంబర్ డా.చిర్రా రాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధి అంటే రంగుల గోడలు అద్దాల మేడలు కాదని ఒక పౌరుని నైతిక అభివృద్దే నిజమైన అభివృద్ధి అని అంబేద్కర్ అన్నారని తన జీవితాన్ని త్యాగం చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు మరియు అగ్రవర్ణ పేదలకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.అనంతరం వి.సి ప్రొ. కె.ప్రతాప్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ప్రొ.రాం చంద్రం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం వారికి పోటీ పరీక్షల పుస్తకాలు మరియు పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రొ.వై నరసింహారెడ్డి హాస్పిటల్ ఆర్.ఎమ్.ఓ డాక్టర్ మంజుల బి.ఎస్.ఫ్ అధ్యక్షులు బాసిపాక ఉమేష్ ప్రధాన కార్యదర్శి గడ్డం కృష్ణ కాంత్ జిల్లా నాయకులు వర్కల ప్రసన్న కుమార్ కట్కూరు సునీల్ దాసరి అఖిల్ దాసరి అఖిల్ నెమ్మది భాగ్యరాజ్ గుగులోతు నవీన్ ఎస్.రాజ్ కుమార్ ఇప్ప మల్లేష్ జంగంపెల్లి పవన్ సూరజ్ రాహుల్ తరుణ్ స్నేహలత కృప షారోన్ సుస్మిత పరిశోధక విద్యార్థులు పి.జి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 35 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

# పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిరసన

**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ( ఎన్ఐఏ) పెట్టిన దేశద్రోహం,ఉప,తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య,తెల్లం రాజు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోట రంగారావు మీద పెట్టిన అక్రమ నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమరం శాంతయ్య తెల్లం రాజు లు పాల్గొని మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ కేంద్ర ప్రభుత్వం అధినేతలైన అమిత్ షా, మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కలిగివున్నాడని ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్ర కేసులను పెడుతున్నారని, నోటీసులను ఇస్తున్నారని వారు విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద చర్యలు, మారనకాండలను ప్రశ్నించి, వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలను మనిషి వేస్తున్నందుకు, తుడిచిపెడుతున్నందుకు, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరస్తు నందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరున్ను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్నదని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా,వరవర రావు, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు




వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే,న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు గారు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పిడిఎస్ యు,పివైఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ విప్లవ పార్టీఆధ్వర్యలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర పద్ధతులలో నోటీసులను బనాయిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న జన్మకారులను ఉద్యమాలను చూసి, దోపిడీ పాలకవర్గాలకు నచ్చటం లేదని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంగానీ పోటు రంగారావు కానీ హింసకు వ్యతిరేకమని, చట్టబద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారనీ, ఇటువంటి ఉద్యమాలను కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుడు పద్ధతులలో దేశద్రోహం, ఉపా, అక్రమ ఆయుధాలు కల్గి ఉన్నాడని లాంటి కుట్రపూరితమైన, అక్రమంగా నోటి సులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని ప్రేరేప్రిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు. ఈసం సింగన్న,ఈసం కృష్ణ,పూణేం మంగయ్య,పూణేం లక్ష్మయ్య, ఊకే బాబు,వాగబోయిన మోహన్ రావు, మోకాళ్ళ పోతయ్య, పూణెం సాంబశివరావు, కుంజ కృష్ణ, ఊకే పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# హరిప్రియ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం... బాధితుడు ప్రాణాలతో చెలగాటం..



### ▶▶న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు ఆర్ బి ఎస్ రాము కలెక్టర్, డి ఎం హెచ్ ఓ కు ఫిర్యాదు... ▶▶కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్పిటల్ యాజమాన్యంపై రెండు కమిటీలు వేయనున్నట్లు డి ఎం హెచ్ ఓ వెల్లడి...

**తిరుపతి, నేటిధాత్రి:**తిరుపతి ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని హరిప్రియ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం.బాధితుడు ఆర్ బి ఎస్ రాము ప్రాణాలతో చెలగాడాటంతో పాటు అతనికి జరిగిన అన్యాయం పై సోమవారం జిల్లా కలెక్టరేట్ లోజరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో తిరుపతి జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే డి ఎం హెచ్ ఓ స్పందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు హాస్పిటల్ పై రెండు కమిటీలు వేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం బాధితుడు ఆర్ బి ఎస్ రాము మాట్లాడుతూ తాను మంగళం డోర్ నెంబర్ 203, సెకండ్ ఫ్లోర్, వాసవి దీప్తి టవర్స్, మంగళం లో కాపురం ఉంటున్నామని అన్నారు. కడుపు నొప్పి కారణంతో తిరుపతి ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని హరిప్రియ హాస్పిటల్లో ఏప్రిల్ 28 2025న చేరడం జరిగిందన్నారు. అన్ని పరీక్షలు నిర్వహించి పిత్తాశయంలో రాయి ఉందని చెప్పి సర్జరీ చేసి జూన్ 18 2025 అన్న డిశ్చార్జ్ చేశారు. ఆపరేషన్ చేసిన తిరిగి యధా ప్రకారం జ్వరం కడుపునొప్పి వాంతులు దురద రావడంతో తిరిగి హరిప్రియ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఆదిత్యాను కలవడం జరిగిందన్నారు. మళ్లీ పరీక్షలు నిర్వహించి పిత్తాశయం దగ్గర చీము ఉందని చెప్పారు. కానీ నిజానికి ఆపరేషన్ సమయంలో కామన్ డాక్ట్ కి గాయం కావడంతో టైప్ ఎ బైల్ లీక్ అయింది. ఈ విషయాన్ని దాచిపెట్టి ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ల బృందం మోసం చేయడంతో పాటు నా ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత కేస్ రిపోర్ట్ తీసుకొని జూలై 4 2025న మధు గ్యాస్ట్రో లివర్ హాస్పిటల్ కువెళ్లడం జరిగిందని చెప్పారు. హాస్పిటల్లో అన్ని పరీక్షలు నిర్వహించి హరిప్రియ హాస్పిటల్ యాజమాన్యం వైద్యుల చేసిన నిర్వహణ గురించి వివరించి వెంటనే బాధితున్ని చెన్నై ఎం ఎం ఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆ ఆస్పత్రిలో అన్ని పరీక్షలు నిర్వహించి సర్జికల్ తప్పిదం వల్ల ఇలా జరిగిందని ఇ ఆర్ సి పి ద్వారా స్టంట్ వేశారు. ఇప్పుడు నా ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మారింది. హరిప్రియ హాస్పిటల్ యాజమాన్యం వైద్యుల నిర్లక్ష్యం వల్ల దాదాపు 17 లక్షల రూపాయలు ఖర్చు అయింది. అంతేకాకుండా నా ప్రాణానికి ప్రమాదం వచ్చి పడింది. అంతేకాకుండా ఉద్యోగం కూడా పోయింది. కావున నా మీద దయ ఉంచి కలెక్టర్ గారు, డి ఎం హెచ్ ఓ వెంటనే స్పందించి హాస్పిటల్ యాజమాన్యం, నిర్లక్ష్యంపై తగు చర్యలు తీసుకొని నాకు జరిగిన ఆర్థిక నష్టంతో పాటు, నా ప్రాణాలతో చెలగాట మాడిన హరిప్రియ హాస్పిటల్ యాజమాన్యం వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు ఆర్ బి ఎస్ రాముతో పాటు బాధితుడు భార్య జయశ్రీ, అసోసియేషన్ ఫోర్ పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ (ఏ పి హెచ్ ఆర్ సి) చైర్మన్ ఎన్ చంద్రకళ , మహిళా నాయకురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# అసోసియేషన్ కమిటీ హాల్ స్థలం సాధనకు కృషి...



### మెకానిక్ కార్మికులకు టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి భరోసా...

**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ కమిటీ హాల్ కు చేస్తున్న కృషికి టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారని అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మున్రెడ్డి తెలిపారు . తిరుపతి నగరంలో నిరంతరం మెకానిక్ వృత్తిలో శ్రమిస్తున్న కార్మికులకు తమ కార్యక్రమాల నిర్వహణకు కమిటీ హాల్ ఎంతో అవసరమని. కమిటీ హాల్ స్థలం కేటాయింపుకు తన వంతు కృషి చేస్తానని టిటిడి బోర్డు సభ్యుడు జి భాను ప్రకాష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈమేరకు తిరుపతి మోటార్ సైకిల్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల ముని రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ నేతలు బుధవారం టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ని కలిసి అసోసియేషన్ కు కమిటీ హాల్ కు స్థలం కేటాయించి ఆదుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆవుల ముని రెడ్డి మాట్లాడుతూ మెకానిక్ వృత్తి జీవనాధారంగా వందలాదిమంది మెకానిక్ లు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. మెకానిక్ కార్మికుల నెలవారి కార్యక్రమాలు నిర్వహణకు అసోసియేషన్ కు కమిటీ హాల్ ఎంతో అవసరమని తెలిపారు. మెకానిక్ కార్మికుల సంక్షేమాన్ని గుర్తించి అసోసియేషన్ కమిటీ హాల్ కు అవసరమైన స్థలం కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీరి వినతి పట్ల సానుకూలంగా స్పందించిన భాను ప్రకాశ్ రెడ్డి. మెకానిక్ కార్మికుల సౌకర్యార్థం కమిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ తో చర్చించి ప్రభుత్వం ద్వారా అసోసియేషన్ కు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినత పత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జలంధర్. ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు.సహాయ కార్యదర్శి పి తేజ రెడ్డి. కార్యదర్శి గురునాథ ఆచారి. ఆర్గనైజింగ్ సెక్రటరీ మణికంఠ.కమిటీ ఇంచార్జ్ ఎం కేశవ ఆచారి. సభ్యులు పాల్గొన్నారు..

# ఈనెల 20న సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు.సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో వృద్ధుడి పై తీవ్ర గాయాలు





**గణపురం, నేటిధాత్రి:** గణపురం గ్రామపంచాయతీ పరిధిలోనీ పోచమ్మ వాడకు చెందిన కడాసుల రాజారాం వయస్సు 66 సంవత్సరాల ఇంటి ముందు కూర్చున్న వృద్ధుడి పైకోతులు విచ్చలవిడిగా దాడి చేసి తీవ్రంగాగాయపరిచాయి.

తీవ్రంగా గాయపడిన రాజారావ్ ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పూర్వం కూడా జరిగి నార్ల సమ్మయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన తెలిసిన విషయమే. ఇదే కాకుండా కుక్కలు కూడా గ్రామస్తులపై దాడి చేస్తున్నాయని ఇలాంటి పరిస్థితులు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకులను, అధికారులను గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఐ జి ఎల్ మెడికల్ క్యాంప్

### ప్రారంభించిన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామంలో నేడు ఇండిన్ గోస్పాల్ లీగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి,ప్రజలతో మమేకమై వారికి బిపి చెక్ అప్ చేసి, వైద్య రిపోర్టను పరిశీలించి, అవసరమైన మందులను అందజేసిన కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు అనంతరం సర్పంచ్, ఉప్పుసర్పంచ్ డాక్టర్ అల్లం రమ ని శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ మాట్లాడుతూ,

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఇండిన్ గోస్పాల్ లీగ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.

సంస్థ నిర్వాహకులను రమ




అభినందించారు.ఈ కార్యక్రమంలో మహమూద్ పట్నం గ్రామ సర్పంచ్ కట్ల ఎల్లయ్య,ఉప్పుసర్పంచ్ ఏశబోయిన అమృత,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్, తౌర్య తండా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,సంస్థ సభ్యులు పాస్టర్ జెవి రత్నం,పాస్టర్ ఏంజిల్ మూర్తి,సిస్టర్ ఏంజెల్ (కౌసల్య) ,ఆర్.ఎం.పి రామపరపు శ్రీహరి, తదితరులు ఉన్నారు.




# మంత్రివర్గంలో బెస్ట్ పర్ఫార్మర్‌గా పేరు తెచ్చుకున్న "పొంగులేటి"








## తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు




# డెడ్‌లైన్ విధించి పనిచేయడం

# ఆయన నైజం






- రెవెన్యూ శాఖలో కీలక సంస్కరణలు తెచ్చిన సమర్థ నేత
- కేవలం పదిరోజుల్లో "వెలుగుమట్ల" సమస్యను పరిష్కరించిన నేత
- నిజమైన బాధితులను గుర్తించి ఇళ్ల పట్టాలు అందజేత
- డిసెంబర్ 9 నాటికి గృహప్రవేశాలు జరిపేందుకు ఇప్పటినుంచే చర్యలు
- పదెకరాల్లో మోడల్ కాలనీ నిర్మాణం
- సమర్థవంతమైన పనితీరుతో మంత్రివర్గంలో స్థానం సుస్థిరం
- ఆదేశాలివ్వడమే కాదు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఆయన పనితీరుకు నిదర్శనం
- ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముగ్గురు మంత్రులు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు పదిహేను రోజుల్లోగా ఇళ్ల పట్టాలిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మడమతిప్పని నాయకుడిగా నిరూపించుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారమే మార్చి 11న ఉపముఖ్యమం త్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులతో కలిసి 311 మంది బాధితులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. మంత్రిగా ఆయన ఏ విషయంలోలైనా వేగంగా స్పందించి అనుకున్నదానికంటే పని పూర్తిచేస్తారన్న పేరుంది. ఆ పేరును వెలుగుమట్ల బాధితుల విషయంలో కూడా మార్చి 1న ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు రోజుల ముందే ఈ ప్రక్రియను పూర్తిచేసి సెభాష్ అనిపించుకున్నారు.

గత ఫిబ్రవరి నెలలో వెలుగుమట్ల (ఖమ్మ) భూదాన్ భూముల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారంటూ పేదల ఇళ్లను కూల్చివేతతో వివాదం రాజుకుంది. జిల్లాకు చెందిన ముగ్గ రు నాయకులు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తుండటంతో విపరీతమైన ఆరోపణలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఇష్టానుసారం వార్తలు రావడంతో ఈ ముగ్గురు మంత్రు లు చాలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. తమపై వస్తున్న ఆపవాదులనులను అసత్యాలని నిరూపించేందుకు ముగ్గురు మంత్రులు తక్షణమే రంగంలోకి దిగి సమస్య పరిష్కారానికి అడుగులు ముందుకు వేసారు. ఆవిధంగా చర్యలు తీసుకున్న తర్వాత మార్చి 11న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన చేతుల మీదుగా బాధితులకు పట్టాలు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "నష్ట నివారణ చర్యల్లో" కీలక పాత్ర పోషించారు. అర్హులైన బాధితులను గుర్తించాలని కలెక్టర్‌ను అదేశించడమే కా కుండా, మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడానికి పదెకరాల భూమిని గుర్తించాలని సూ చించారు. ఆదిశగా ఆయన వ్యక్తిగతంగా ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు కృషిచేశారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంగంలోకి దిగి, తన శాఖకు చెందిన సమస్యే కావడంతో, ఖాళీ చేయించిన కుటుంబాలకు కావలసిన భూమినిఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించారు. గుర్తించిన భూమికి వారంలోగా నిర్మాణానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేస్తామని స్పష్టం చేశా రు. ఆవిధంగా ముగ్గురు మంత్రులు గత కొద్దికాలంగా అనవసర రాద్ధాంతానికి కారణమైన వెలుగుమట్ల వివాదానికి ముగింపు పలికారు. అంతేకాదు ఈ ఏడాది డిసెంబర్ 9నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ముఖ్యమంత్రిచేత గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తామని కూడా స్పష్టం చేయడం విశేషం. బాధితులను ప్రస్తుతం కొన్ని తాత్కాలిక షెల్టర్లకు తర లించారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్, తదితర ఫంక్షన్ హాళ్లలో 700 బాధితులకు స దుపాయం కల్పించగా, మరికొంతమందిని కూల్చివేతల ప్రక్రియ పూర్త యిన వెంటనే ప్ర భుత్వ పునరావాస కేంద్రాలకు కలెక్టర్ తరలించారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకుఅనుకున్న ప్రకారం మోడల్ కాలనీ నిర్మాణం పూర్తిచేసి, వీరితో గృహప్రవేశాలు పూర్తిచే యించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. కాలనీ నిర్మాణానికి అవసరమైన విశాలమైన రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పిస్తారు. ఇక పారిశుధ్య కార్యక్రమం కింద స మగ్రమైన రీతిలో మురుగునీటి పారుదల సౌకర్యాన్ని కల్పించనున్నారు. అంతేకాదు కాలనీలో ఒక ఆసుపత్రి, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నిర్మిస్తారు. ప్రభుత్వ వీటిని మిగిలిన 16ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. వీటితో పాటు ఒక కమ్యూనిటీ హాల్‌ను, కమర్షియల్ కాం ప్లెక్స్‌ను నిర్మాణాలు కూడా పూర్తిచేస్తారు. ఈ శాఖ మంత్రి కావడంతో పొంగులేటి శ్రీని వాసరెడ్డి ప్రత్యేకంగా ఈ పనులను పర్యవేక్షించనున్నారు. ప్రజాప్రభుత్వంలో నిరుపేదలకుఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమన్న సత్యాన్ని నిరూపించే దిశగా ముఖ్యంగా వివాదాస్పద వెలుగుమట్ల బాధితుల విషయంలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ,గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో ఎంతో చురుగ్గా పనిచేశారు. క్షేత్రస్థాయిలోఅధికార్లతో సామాజిక-ఆర్థిక సర్వే చేయించారు. సుమారు 412మంది బాధితులను గు ర్తించగా తొలిదశలో 311మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అనర్హులకు జాబితాలో చోటు లేకుండా పారదర్శకంగా సకల జాగ్రత్తలు తీసుకున్నారు. "పేదవాడి కన్నీరు తుడవడమే తన ధ్యేయం"గా పొంగులేటి పనిచేస్తున్నారు. వెలుగుమట్ల కూల్చివేతల విషయంలో తన పై వచ్చిన ప్రతికూలతను మానవతా దృక్ప థంతో వ్యవహరించి బాధితులకు శాశ్వత పునరావాసం కల్పిం చడం ద్వారా సానుకూలంగా మలచుకోవడం ఆయన సమర్థ నాయకత్వాన్ని వెల్లడిస్తోంది.

> మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

కేవలం స్థానిక సమస్యలకే కాదు రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం కోసం "భూ భారతి పోర్టల్"తో పాటు కొత్త రెవెన్యూ చట్టాన్ని అమల్లోకి తేవడంలో కీలకంగా వ్యవహ రిస్తున్నారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తూ సుమారు 2.35లక్షల పెండింగ్ మ్యుటేషన్ల ను క్లియర్ చేయడం ఆయన ప్రతిభకు, నిబద్ధమైన పనితీరుకు నిదర్శనం. ధరణి పోర్టల్ లో అప్పీలు చేసుకునే అవకాశం పరిమితంగా వుండేది. ఈ ఇబ్బందిని అధిగమించే రీతిలో, తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిల్లోనే సమస్యను పరిష్కరించుకునే వెసులుబాటు కల్పించడం భూభారతి చట్టం ప్రత్యేకత. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి కమతానికి 12అం కెలతో కూడిన "భూదార్ నెంబరు"ను కేటాయిస్తారు. దీని ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలు, మ్యాప్‌లు అందుబాటులో వుంటాయి. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియుసర్వే విభాగాలను ఒకే ఛత్రం కిందికి తెచ్చారు. దీనివల్ల భూమి రిజిస్ట్రేషన్ కాగానే ఆ టోమేటిక్‌గా మ్యుటేషన్ జరిగేలా, వారసత్వ భూములు ఎటువంటి జాప్యం లేకుండా బదలాయింపు జరిగేలా నిబంధనలు రూపొందించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సాదా బైనామాలను క్రమబద్ధీకరించే అవకాశం కల్పించారు. ఫిర్యాదులు, అప్పీళ్ల విషయంలో రైతులనుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయరు. ఆబాదీ, గ్రామకంఠం భూములకు కూడా యాజమాన్య హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ చట్టాన్ని కొన్ని మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి "ఇంటిగ్రేటెడ్ డిజిటల్ సిస్టమ్" అందుబాటులోకి రానుంది. దీనిద్వారా రైతులు ఒక్క క్లిక్‌తో తమ భూముల వివరాలు తెలుసుకోగలుగుతారు. ధరణికి, భూభారతికి వున్న ప్రధానమైన తేడా ఏంటంటే, ధరణిలో కేవలం డిజిటల్ రికార్డులుండగా, భూభారతిలో డిజిటల్‌తో పాటు మాన్యువల్ రికార్డులను కూడా నిర్వహిస్తారు. రాష్ట్రంలోని 18లక్షల ఎకరాల భూములు వివాదాల్లో వుండటం వల్ల పార్ట్-బి (నిరోధిత జాబితా)లో వుండిపోయాయి. ఇప్పుడు కొత్తగా తెచ్చిన భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించి అసలైన యజమా నులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తు న్నారు. రెవెన్యూ శాఖలో ఇన్ని మార్పులు తీసుకొ చ్చిన ఘనత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదే అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

రాష్ట్ర వ్యాప్తం గా మూడులక్షల ఇళ్లను నిర్మించే లక్ష్యాన్ని సాధించాలన్న తపన ఆయనలో బాగా కనిపిస్తున్నది. ఈ దిశగా అధికార్లను పరుగులు పెట్టిస్తున్నారు. మార్చి నెలాఖరుకు మొదటి విడత పూర్తిచేసి, ఏప్రిల్ నుంచి రెండో విడత ప్రారంభించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో "బెస్ట్ పర్మాఫర్మర్"గా పొంగులేటి ఇప్పటికే పేరు తెచ్చుకున్నారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేయడం, పనులపై పూర్తి అవగా హనతో అధికార్లపై పట్టు సాధించి పనులు చేయించడం ఆయన ప్రత్యేకత. ఈ లక్షణమే ఆయన్ను విలక్షణ నాయకుడిగా గుర్తింపు తెచ్చింది.

అంతదాకా ఎందుకు, ఎన్నో ఏళ్లుగా ఏటూ తేలని, వెలుగుమట్ల భూముల వివాదాన్ని కేవలం పదకొండు రోజుల్లో పరిష్కరించి, బాధితులకు పునరావాస సదుపాయం ఘనత పొంగులేటిదే అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. దీంతో ఇప్పటివరకు ఆ భూముల్లోతాము నిర్మించుకున్న ఇళ్ల విషయంలో సందిగ్ధంతో వున్న బాధితులకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించినట్లయింది. మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశా లు నిర్వహించాలన్నది ఆయన లక్ష్యం. ఇందుకోసం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయిస్తున్నారు.

భూముల సర్వే విషయంలో ఇప్పటివరకు అనుసరిస్తున్న సంప్రదాయ విధానానికి స్వస్తి పలికి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. భూ రికార్డులు మరింత కచ్చితంగా వుండేందుకు వీలుగా జీపీఎస్, డీజీపీఎస్ రోవర్ పరికరాలను ప్రవేశ పెట్టారు. ఇక రెవెన్యూ శాఖను కేవలం పన్నులు వసూలు చేయడానికి మాత్రమే కాకుండా, ప్రజా సేవకు పనిచేసేవిధంగా తీర్చిదిద్దారు. రెవెన్యూ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో ఇప్పటివరకు అద్దె ఇళ్లలో కొనసాగుతున్న 230 తహసీల్దార్, ఆర్డీవో కార్యాల యాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాలికలు రచించారు. ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, ఒక్కొక్క ఇంటికి అందించే రూ. 5లక్షలను నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నాలుగు విడతలుగా జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

రెవెన్యూగృహ నిర్మాణ శాఖలతో పాటు ఆయన సమాచార పౌరసంబంధాలశాఖను కూడా నిర్వహిస్తున్నారు. ఈ మూడు శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ఆయన సొంత జిల్లా అయిన ఖమ్మం జి ల్లాలో పూర్తిగా పది స్థానాలను కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చేలా చేసిన ఘనత ఆయనదే. ఆ విధంగా ఆయన సొంత జిల్లాతో పాటు, కేబినెట్‌లో కూడా తన స్థానాన్ని పదిలం చేసుకు న్నారు. పనితీరు విషయంలో ఆయన ప్రభుత్వం, ప్రజలనుంచి పూర్తి మార్కులు సంపా దించుకున్నారు. పొంగులేటి విజయంలో ఆయన పాటించే "డెడ్‌లైన్" అంశం చాలా కీల కం. ఆయన సాధిస్తున్న విజయాలకు దీన్ని పాటించడమే ప్రధాన కారణం. అంతేకాదు ఆయన కేవలం ఆదేశాలివ్వడానికే పరిమితం కారు. క్షేత్రస్థాయిలో పనుల తీరును ఎప్పటి కప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తుంటారు. ఆయన పాటించే "డెడ్ లైన్" వల్ల తక్కువ సమ యంలో ఎక్కువ ఫలితాలు చూపగలు గుతున్నారు.





"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22ND ANNIVERSARY 2004-2026





నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉ ంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉ ంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉ ండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉ త్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉ ండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాటాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉ ప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉ ంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉ పయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 16-04-2026 నేటిధాత్రి



# కరీంనగర్‌లో జాగృతి బలోపేతం... పలువురు నాయకుల చేరిక



కరీంనగర్, నేటిధాత్రి:
తెలంగాణ సమూల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జాగృతి సంస్థలోకి పలువురు నాయకులు చేరారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ చేరికలు చోటుచేసుకున్నాయి.
జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన వైఎస్సార్‌టీపీ మాజీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బండమీద అంజయ్య, హుజురాబాద్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ జంపాల రితిష్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు అంబల హరిష్ జాగృతిలో చేరారు. అదేవిధంగా గంగాధర మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా సెల్ ఇంచార్జ్ మ్యాక వినోద్, నాయకులు గంగాధర మోహన్, సుంకపాక రమేష్, గంగాధర మనోజ్, సుంకపాక కిరణ్ తదితరులు కూడా జాగృతి వైపు అడుగులు వేశారు.
ఈ సందర్భంగా వారందరికీ కవిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ భవిష్యత్తును మార్చే నూతన రాజకీయాలకు జాగృతి వేదిక అవుతుందని పేర్కొన్నారు.
అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ, ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జాగృతి పార్టీ ఆవిర్భావ సభ జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే 50 కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత కూడా ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉండటం ఎందుకని ఇప్పటివరకు పాలించిన పార్టీలు సమాధానం చెప్పాలని నాయకులు ప్రశ్నించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, నాయకులు బుడిగె పర్శారం గౌడ్, యండి సల్మ, పోన్నం రమేష్, లింగారెడ్డి, తాజ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాగృతి జిల్లా నాయకుడు యండి సల్మ రూపొందించిన పార్టీ ఆవిర్భావ వాల్ పోస్టర్‌ను కవిత చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు



- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం
ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి.
ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ పక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు.
2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు.
2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

# రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

- యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే
- డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం
- మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు
- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆగ్రహం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

# మహిళాబిల్లు, పునర్విభజన చట్టం

- రెంటికీ లింకుపై విపక్షాల ఆందోళన
- పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడుతున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ
చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణంగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వకపోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో
కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

# సీఎం రేవంత్ తీరుపై బీజేపీ మండిపాటు

హైదరాబాద్, నేటిధాత్రి:
మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయెుద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణ్యాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

# మహిళా రిజర్వేషన్లతో పాటు బిసి బిల్లు పెట్టాలి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు పైన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన ను రెండింటిని ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని ఎంపి మల్లు తెలిపారు. రెండింటిని విడదీసి వేరు వేరుగా చర్చించి అమలు పైన విధివిధానాలపైన పారల్మటెంట్ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అన్నారు.రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదని, మరి ఇంత కాలం మోడీ ఈ బిల్లును పట్టించుకోలేదన్నారు. 2026 తర్వాత జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 లోక్ సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నిక అయ్యేందుకు అవకాశం ఉండేదని అన్నారు. 2026 జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన ను కలపడంతో రాజకీయ కుట్ర ఉందన్నారు.

# దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

చెన్నై, నేటిధాత్రి:
దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ పక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# మోడీ మహిళలకు అతిపెద్ద కానుక...

# నారీ శక్తి వందన్ చట్టంపై హర్షం



వరంగల్, నేటిధాత్రి:
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సుపరిపాలన కొనసాగుతుందని, వరంగల్ నగరంలో అపూర్వ అభివృద్ధి జరుగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పేర్కొన్నారు. 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ జరుగుతోందని తెలిపారు. అలాగే 'పీఎం మిత్ర' టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని చెప్పారు. మహిళల రాజకీయ సాధికారతకు దోహదపడే చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం దేశ రాజకీయాలలో కీలక మలుపుగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌లో నారీమణులతో కలిసి విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు టీ స్టాల్స్ పంపిణీ చేశారు. 'పీఎం స్వనిధి' పథకం ద్వారా చిన్న వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.

# పునర్విభజన జనాభా ప్రకారమే



- రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే
- సీఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

వరంగల్, నేటిధాత్రి:
నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన పక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ పక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన పక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

హైదరాబాద్, నేటిధాత్రి:
జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999